మానుల గత వారంలో (ఆదివారం)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 16, పేజీలు : 8+16 వెల : 6.50



ఎన్టీఆర్ చిత్రంతో రూ.100 వెండి నాణెం 3లో

రాష్ట్రాలు అంగీకరిస్తే జిఎస్టీ పరిధిలోకి పెట్రోలు, డీజిల్ 5లో


# కొండగట్టు అంజన్నకు మరో ₹. 500 కోట్లు



కొండగట్టు అంజన్న ఆలయం వద్ద సిఎం కెసిఆర్

## వరాల జల్లు కురిపించిన సిఎం కెసిఆర్

అవసరమైతే వెయ్యి కోట్లయినా ఇస్తానని వెల్లడి

ఇప్పటికే 100 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి

అభివృద్ధి పనుల సమీక్షకు మళ్లీ వస్తానన్న సిఎం



కొండగట్టులో బుధవారం ఆలయం అభివృద్ధిపై సమీక్ష చేస్తున్న సిఎం కెసిఆర్

**మల్యాల, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఆదరణకు నోచుకుని కొండగట్టు అంజన్న ఆలయానికి సిఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. ఊహించని రీతిలో సిఎం ఆలయ అభివృద్ధికి ఇప్పటికే ప్రకటించిన 100 కోట్లు నిధులే కాకుండా మరో 500 నుండి 1000 కోట్లు కేటాయించేందుకు వెనుకాడేది లేదని సిఎం వరాల జల్లు కురిపించారు. బుధవారం జగిత్యాలజిల్లా మల్యాలమండలం కొండగట్టు ≫2



బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి తలసాని

తెలంగాణకు లేని అనుమతి

# కడపకెలా వచ్చింది?

## రాష్ట్రంపై కేంద్రం చిన్నచూపునకు ఇదే నిదర్శనం

అసెంబ్లీ ఎన్నికలకు ఎవరితోనూ పొత్తుల్లేవు..

కాంగ్రెస్‌తో అసలే లేదు: మంత్రి తలసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి15:** ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి కేంద్రం ఏ ప్రాతిపదికన అనుమతి ఇచ్చిందని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్దక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవానికి అనుమతి ఇవ్వని కేంద్రం... ఏపీకి మాత్రం పర్మిషన్ ఇవ్వడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం కడప స్టీల్ ప్లాంట్‌కు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి ఏపి ప్రభుత్వానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని తెలిపారు. కానీ, తెలంగాణలో సెక్రటేరియట్ ప్రారంభానికి తాము అనుమతి అడిగితేమాత్రం ఇవ్వలేదని మండిపడ్డారు. ఈనెల17న ప్రారంభిస్తామని గతంలోనే ప్రకటించామని ≫2

ఢిల్లీ లిక్కర్ స్కాం:

## గౌతమ్ మల్హోత్రాకు 2 వారాల రిమాండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో పంజాబ్‌కు చెందినగౌతం మల్హోత్రాకు రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం నాడు రెండువారాల రిమాండు విధించింది. ఎనిమిది రోజులుగా ఇతను ఈడీ కస్టడీలో వుండడం తెలిసిందే. ఈ కస్టడీ బుధవారం నాడు ముగియడంతో ఈడీ అధికారులు అతనికి వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు తరలించారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మల్హోత్రాకు రెండు వారాల జుడిషియల్ రిమాండు విధించారు. అనంతరం నిందితుడిని నేరుగా తీహార్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టుకు మల్హోత్రా నేర చరిత్ర వివరాలను అందించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మల్హోత్రా పాత్ర కీలకంగా వుందని ఈడీ అధికారులు కోర్టుకు ≫2

# తీరు మారని నేతలను మార్చేస్తా



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి థాకరే తదితరులు

## టిపిసిసి ఉపాధ్యక్షుల భేటీలో మాణిక్‌రావు థాకరే

34 మందిలో 9 మంది ఉపాధ్యక్షులే హాజరు

పనిచేయని వారికి పదవులెందుకని వ్యాఖ్య

28 నుంచి భువనగిరి, నల్లగొండ, ఖమ్మంలో పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి15:** తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల్ ఇన్‌చార్జి మాణిక్ రావు వివరణ ఇచ్చారు. ఎంపీ కోమటిరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని, పార్టీ లైన్‌లోనే ఉన్నారని థాక్రే తెలిపారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ చెప్పిన మాటలకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నాయకులంతా ఐక్యంగా ఉన్నారని ఏఐసిసి ఇన్‌చార్జ్ మాణిక్‌రావు థాక్రే పేర్కొన్నారు. రాష్ట్ర నేతలంతా త్వరలోనే పాదయాత్ర చేస్తారని వెల్లడించారు. ఈనెల 28 నుంచి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాథ్ సే హాథ్‌జోడోయాత్ర చేస్తారని వివరించారు. మంగళవారం ఎయిర్‌పోర్టులో, బుధవారం ఉదయం తనను రెండు సార్లు కలిసి తాను చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరణ ఇచ్చినట్లు థాక్రే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర పార్టీలతో పొత్తులు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా గెలిచే సత్తా ఉందని మాణిక్‌రావు థాక్రే స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌తో పొత్తులు ఉండవని పునరుద్ఘాటించారు. నాయకులు అంతా ఐక్యంగానే ఉన్నారని, కలిసికట్టుగా పని చేస్తారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు థాక్రే వెల్లడించారు. పనితీరు బాగా లేకుంటే పార్లమెంట్ ఇన్‌చార్జీలుగా ఉన్నవారిని మార్చాల్సి ఉంటుందని మాణిక్‌రావు థాక్రే హెచ్చరించారు. గాంధీభవన్‌లో బుధవారం ఉదయం టిపిసిసి ఉపాధ్యక్షులతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి 34 మంది టిపిసిసి ఉపాధ్యక్షులకుగాను కేవలం 9 మంది మాత్రమే హాజరయ్యారు. థాక్రేతో సమీక్షకు 25మంది టిపిసిసి ఉపాధ్యక్షులు హాజరు కాలేదు. పీసీసీ ఉపాధ్యక్షులు గైర్హాజరుపై థాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి పని చేయలేని వారికి పదవులు ఎందుకని తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఎందుకు హాజరు కాలేదో వివరణ అడగాలని ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డికి సూచించారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఇన్‌చార్జీలు తప్పకుండా పర్యటించి జోడో యాత్రపై నివేదికలు ఇవ్వాలని మాణిక్‌రావు థాక్రే ఆదేశించారు. శుక్రవారం మరోకసారి ఉపాధ్యక్షుల సమావేశం నిర్వహించాలని.. హాజరు కాని ≫2



బిబిసి ఆఫీసులపై ఆగని

## ఐటి దాడులు

పన్నులపై సిబ్బందిని ప్రశ్నించిన అధికారులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** దేశరాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి కేంద్రాలుగా కొనసాగుతున్న బ్రిటిష్‌బ్రాడ్‌కాస్టింగ్‌కంపెనీ(బిబిసి)పై రెండోరోజు కూడా ఆదాయపు పన్నుశాఖ అధికారుల సోదాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీపై వివాదాస్పద డాక్యుమెంటరీ ప్రసారం చేసిన కొన్ని వారాలకే ఈ దాడులు సోదాలు కొనసాగడం ఇపుడు విపక్షాలకు అస్త్రంగా మారింది. 2002 గుజరాత్ దాడులు అల్లర్లపై ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. బిబిసి తన ఉద్యోగులందరికీ ఇమెయిళ్లు పంపించింది. బ్రాడ్‌కాస్టింగ్ ఉద్యోగులందరినీ ఇంటినుంచే విధులు ≫2

కర్ణాటక, తమిళనాడులో

## ఎన్ఐఎ సోదాలు

ఐసిస్ సానుభూతి పరులకోసం వేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద కార్యకలాపాలు మరోమారు దేశంలో వేళ్లూనుకునే అవకాశం వుందనే సమాచారంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) బుధవారం నాడు తమిళనాడు, కర్నాటకలలోని పలుచోట్ల సోదాలు నిర్వహించింది. కర్నాటకలోని మంగళూరులో ఇటీవల సంభవించిన పేలు డుకు ఐసిఎస్ ఉగ్రవాదులు కారణమని వార్తలు రావడం, ఇది మాపనేనని ఆ సంస్థ ప్రకటించడం తెలిసిందే. ఇదే సమయంలో తమిళనాడులో ఇటీవల పలుచోట్ల కలక లం రేపిన పేలుడు పదార్థాల లభ్యత విషయంలోనూ ఐసిస్ హస్తం వుందని ప్రచారం జరిగింది. ఈ రెండు ఘటనలపై నిగ్గు తేల్చేందుకు ఎన్ఐఎ అధికారులు రెండు రాష్ట్రాలలో తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఐసిఎస్‌కు చెందిన ≫2



పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టులు

## 33 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌కు ఎదురుదెబ్బ

ముగ్గురిపై మూడు లక్షల రివార్డు.. సుకుమా జిల్లాలో ఘటన

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎదురవుతున్నాయి. మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, మహారాష్ట్రపోలీసులు ఉమ్మడి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు ఉద్యమం కాస్తా సన్నగిల్లిందని పోలీసులు అంటున్నారు. ఛత్తీస్‌ఘఢ్ అటవీ ప్రాంతంలో తలదాచుకుని ఉన్నతాధికారుల మాట, మరోపక్క సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్ రోజురోజుకు మావోయిస్టులపై పోలీసులు పై చేయి సాగిస్తున్నారు. ఈ క్రమంలో నిత్యం ఏదో ఒక చోట ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. మరో అడుగు ముందుకు వేసి ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లకుండా వారిలో చైతన్యం తీసుకువస్తున్నారు. ఆదివాసీల కోసం అక్కడి ప్రభుత్వం(పోలీస్) లోన్ వర్రా వంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అమాయక ఆదివాసీలు మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులు కాకుండా చూడటంతోపాటు ఇప్పటికే ఉద్యమంలో ఉన్నవారిని ఇంటికి పిలిపించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. మావోయిస్టు పోలీసుల మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంలో ఎందరో ఆదివాసీలు ఆసువులు బాసారు. తాజాగా పోలీసులు చేపట్టిన లోన్ వర్రా కార్యక్రమానికి ఆదివాసీలు వడివడిగా ఆకర్షితులౌతున్నారు. తాజాగా గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా పోలీసుల ఎదుట ముప్పై మూడు మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో రూ.3లక్షల రివార్డు ఉన్న ముగ్గురు మావోయిస్టులు ఉండటం గమనార్హం. వీరందరి లొంగుబాటును గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేసి వీరి లొంగుబాటుకు సంబంధించిన వివరాలను సుకుమా పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించి ఎవరూ ఉద్యమంలో పాల్గొనవద్దని మావోయిస్టు ఉద్యమంలో సాదించేది ఏమిలేదని ప్రాణాలు పోగొట్టుకోవద్దని గిరిజనులకు హితబోదచేసారు. శబరి దళ కమాండర్‌ను సందీప్‌ను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని లేదంటే రెండు రాష్ట్రాల అధికార పార్టీ నేతలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మావోయిస్టు ≫2

# పట్టాలు తప్పిన 'గోదావరి'



రైల్వే పట్టాలు పునరుద్ధరిస్తున్న సిబ్బంది



పట్టాలు తప్పిన గోదావరి చక్రాలు

ట్రాక్‌తప్పి కిలోమీటరు దూరం దూసుకెళ్లిన 6 బోగీలు

ప్రయాణికులు సురక్షితం

కొన్ని గంటల్లో ట్రాక్ మరమ్మతులు పూర్తి చేసి, రైళ్లను పునరుద్ధరించిన అధికారులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వస్తున్న గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సమీపంలో పట్టాలు తప్పింది. రైలులోని 6 బోగీలు పట్టాలు తప్పగా ప్రయాణికులు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. మంగళవారం సాయంత్రం 5:20 గంటలకు విశాఖ నుంచి బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) బుధవారం ఉదయం 6:15 గంటలకు హైదరాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవాల్సి ఉండగా ఆలస్యంగా వచ్చింది. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ అండర్‌పాస్ వద్దకు రాగానే రైలు ఒక్కసారిగా పట్టాలు తప్పి ప్రమాదానికి గురయ్యింది. ఆయిల్ లీకేజీ, ఆటోమెటిక్ బ్రేక్ పడటంతోనే రైలు పట్టాలు తప్పిందని రైల్వే అధికారులు నిర్ధారించారు. ఎస్ 1 నుంచి ఎస్ 4 వరకు కోచ్‌లతో మరో రెండు లగేజీ, ప్రయాణికుల బోగీలు పట్టాలు తప్పి ట్రాక్ పక్కన విద్యుత్ స్తంభాన్ని డీకొట్టినప్పటికి పల్టీ పడకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది. రైలులో ఉదయం 5:20 గంటల సమయంలో శబ్దం వచ్చి ట్రాక్ తప్పి కిలోమీటర్ దాకా బోగిలు దూసుకువెళ్లాయి. దీంతో అర కిలోమీటర్ వరకు రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ప్రయాణికులు ఒక్క సారిగా భయాందోళనకు గురై రైలు దిగి ≫2

## 72 వేలకు చేరనున్న టర్కీ భూకంప మృతులు!

**అన్‌టాకియా, ఫిబ్రవరి 15:** తుర్కియేలో భూకంపం సృష్టించిన విలయంలో సుమారు 72వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తుర్కియే వాణిజ్య సంస్థల సమాఖ్య తుర్కిష్ ఎంటర్‌ప్రైజ్ అండ్ బిజినెస్ కాన్ఫెడరేషన్ అంచనా వేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ సుమారు 80 మిలియన్ అమెరికన్ డాలర్లు నష్టపోయే అవకాశముందని తన నివేదికలో వెల్లడించింది. ఇది దేశ జిడిపిలో 10 శాతం కంటె ఎక్కువని పేర్కొంది. మరోవైపు సహాయకచర్యలు కుంటుపడిన సిరియాలో భూకంప బాధితులను ఆదుకోవడానికి వేర్పాటువాదుల అధీనంలో ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లేందుకు ప్రభుత్వంతో ఐక్యరాజ్యసమితి ఒప్పందం కుదుర్చుకుంది. వివిధ అరబ్‌దేశాలు పంపించిన ≫2



హైదరాబాద్‌లో 500 పైగా

## అమెరికా సంస్థలు రానిస్తున్నాయి

-మంత్రి కెటిఆర్

7లో

## నేడు సిద్దిపేట, గజ్వేల్‌లో సిఎం కెసిఆర్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి15:** గురువారంనాడు సిద్దిపేట, గజ్వేల్‌లలో పర్యటనకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెళ్లనున్నారు. ఆయన వెంట పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ కూడా వెళ్లనున్నారు. సిద్దిపేట,గజ్వేల్‌లో పలు గ్రామాలతో పాటు కూడవెల్లి వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు, కొండపోచమ్మ మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లను ఇరువురు ముఖ్యమంత్రులు పరిశీలించనున్నారు.

ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, పంజాబ్ ముఖ్యమంత్రి బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. హైదరాబాద్‌లో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి15:** తెలంగాణ ప్రభుత్వఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ,స్నేహ పూర్వక ప్రభుత్వమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీని బుధవారం ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ,ఉపాధ్యా యుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. నూతన రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ఉద్యోగులకు గణనీయమైన పిఆర్సీని ఇస్తున్నామన్నారు.

సిఎం కెసిఆర్ ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరితో ఉన్నారని,సరైన సమయంలో ఉద్యోగులకు మేలు చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని సిఎం ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు.

# కొండగట్టు అంజన్నకు మరో 500 కోట్లు



బుధవారం కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సిఎం కెసిఆర్

≫ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి సిఎం కేసీఆర్ ఉదయం 11.20 ప్రాంతంలో చేరుకుని శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు, అధికారులు కేసీఆర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయంలో గల బేతాళ స్వామి, పాత పుష్కరిని, కొత్త కొనేరు, సీతమ్మ కన్నీటి గుంత, కొండల రాయుడు, గుహ,దీక్షపరుల దీక్ష, విరమణ, యాగశాలను పరిశీలించారు. అనంతరం మాస్టర్‌ప్లాన్‌తో ఆలయంలో చేపట్టబోయే పనులపై అంశాల వారీగా సిఎం సమీక్షించి, కొండగట్టు ఆలయాన్ని అద్భుత దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దుటకు 1000 కోట్లు అయిన ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని, దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అద్భుతమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు హనుమాన్ ఆలయంను తీర్చిదిద్దుతామని సిఎం ప్రకటించారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకుని అంజన్న ఆలయ అభివృద్ధికి ఇటీవలే కేసీఆర్ 100 కోట్లు మంజూరు చేయగా, బుధవారం కొండగట్టుకు వచ్చిన సిఎం ఎవరి ప్రమేయం వినతి లేకుండానే ఊహించని విధంగా ఆలయానికి మరో 500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించడం సర్వత్రా హర్షం నెలకొంది. కొండగట్టుకు వచ్చే భక్తులకు అన్ని వసతులు ఉంటేనే వారు తిరిగి ఆలయానికి వస్తారని, ఆలయంలో వసతులు గొప్పగా ఉండాలని అంతేకాకుండా అతిపెద్ద హనుమాన్ దేవాలయంగా దేశంలోనే ప్రఖ్యాతి గాంచాలని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కొండగట్టులో గొప్పగా హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరగాలని, కొండగట్టు ఆలయ విస్తరణకు 850 ఎకరాలలో అభివృద్ధి విస్తరణపనులు చేపట్టాలనిసూచించారు.అంతేకాకుండా 85ఎకరాల్లో విస్తారంగా పార్కింగ్ సదుపాయాలతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు ఎక్కడ లోటు లేకుండా త్రాగునీరు, కొనేరు, కళ్యాణ కట్ట నిర్మాణాలను చేపట్టాలని అన్నారు. ఘాట్ రోడ్డు మార్గం ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా సరిచేయాలని అన్నారు. దేశంలోనే కొండగట్టు ఆలయాన్ని ఆధ్యాత్మిక అద్భుత మహిమాన్విత అంజన్న క్షేత్రంగా తీర్చిదిద్ది భక్తులకు గొప్ప వసతులను కల్పించడమే తమ లక్ష్యమని కేసీఆర్ పేర్కొన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల సమీక్షకు తానే మళ్ళీ కొండగట్టుకు వచ్చి పరిశీలిస్తామని కూడా కేసీఆర్ అన్నారు.

**ఆగమ శాస్త్రం ప్రకారమే అభివృద్ధి పనులు చేపట్టాలి....**

కొండగట్టులో ఆలయ విస్తరణలో చేపట్టే పనులను కూలంకశంగా ఆగమ శాస్త్ర నియామాలను పాటించి విస్తరణ పనులను చేపట్టాలని సిఎం కేసీఆర్ అన్నారు. ఆర్కిటెక్ట్ నమూనాలను ఆలయంలో వివిధ కట్టడాల తొలగింపు నిర్మాణాలపై తగు జాగ్రత్తలు వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఆలయంలో శ్రీ స్వామివార్ల మూల విరాట్‌కు ఎటువంటి మార్పు లేకుండా ఇతరత్రా విస్తరణ పనులను ఆగమ శాస్త్ర పద్ధతుల అనుసరించే చేపట్టాలని అన్నారు. ప్రకృతి రమణీయత కు భంగం వాటిల్లకుండా దేవాలయాన్ని అన్ని హంగులతో అద్భుతంగా తీర్చిదిద్దాలని కేసీఆర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జడ్పి చైర్మన్ వసంత, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, బాల్క సుమన్, రసమయి బాలకిషన్, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన రావు, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 72 వేలకు చేరనున్న టర్కీ భూకంప మృతులు!

≫ సామగ్రితో పలు విమానాలు సిరియాకు చేరుకుంటున్నాయి. దేశంలో మొత్తం 41,500కు పైగా భవనాలు నేలమట్టం కాగా, నివసించడానికి పనికిరానివిగా మారాయని తుర్కియే ప్రభుత్వం ప్రకటించింది. అడియమాన్ ప్రావిన్సులో ఓ 18 ఏళ్ల యువకుడిని కహ్రామన్మారస్‌లో మరో ఇద్దరు సిబ్బంది రక్షించారు. గడ్డకట్టే చలిలో ఇబ్బందులు పడుతున్న బాధితులను ఆదుకోవడానికి ఖతర్ ముందుకు వచ్చింది. ఫుట్‌బాల్ ప్రపంచకప్ వేడుకల్లో తాత్కాలిక నివాసాలకు ఉపయోగించిన టెంట్ సామగ్రిని తుర్కియేకు పంపడానికి నిర్ణయించింది. తొలి విడతలో 350 శిబిరాల నిర్మాణాలకు సరిపడ సామగ్రిని పంపించింది. రెండు దేశాల్లోనూ ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 41 వేలు దాటింది.

## తీరు మారని నేతలను మార్చేస్తా

≫ వారందరిని తిరిగి పిలువాలని సూచించారు. తాను కూడా త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తానని ఈనెల 28వ తేదీన భువనగిరి,మార్చి 1వ తేదీన నల్లగొండ,2వ తేదీన ఖమ్మంలో పర్యటించనున్నట్లు వివరించారు.

ఇన్‌చార్జ్ బాధ్యతలు సక్రమంగా నిర్వహించనట్లయితే తక్షణమే.. వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తామని, పార్టీకి సమయం కేటాయించని వారు ఎంతటి వారైనా అవసరం లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. కొందరు ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావించగా... ఇంకోసారి మాట్లాడదామని సర్ది చెప్పారు.

## తెలంగాణకు లేని అనుమతి కడపకెలా వచ్చింది?

≫ గుర్తు చేశారు.అయినా కూడా పర్మిషన్ ఇచ్చేందుకు నిరాకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సర్కారుకు అనుమతి ఇచ్చారని తమకేం ఈర్ష్య లేదన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వ్యవస్థలను ఎలా నడుపుతుందో దేశం అంతా గమనిస్తోందన్నారు. సెక్రటేరియట్ కట్టడం చూసి కొంత మంది ఓర్వలేక పోతున్నారన్నారు. సెక్రటేరియట్ కట్టడం గొప్పతనం భవిష్యత్‌లో అందరికీ తెలుస్తుందన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్‌తో అసలే లేదని, కాంగ్రెస్‌తో పొత్తు అనే మాటే ఉండదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కిషన్‌రెడ్డి అంబర్‌పేట,సికింద్రాబాద్‌లో చేసిన అభివృద్ధి గురించి చెప్పాలని డిమాండ్ చేశారు. అంబర్‌పేటలో చేసిన అభివృద్ధిపై అంబర్‌పేట ఎమ్మెల్యే రెడీగా ఉన్నారని పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గంటకో మాట మాట్లాడుతున్నారని,మాటల్లో విశ్వసనీయత లేదన్నారు. వెంకటరెడ్డి పొద్దున ఒక మాట..సాయంత్రం మరో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్‌తో పొత్తు అనే మాటే లేదని, బిఆర్ఎస్ పార్టీకి పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.కోమటిరెడ్డి స్టాండర్స్ లేని వ్యక్తి అని,ఆయన వ్యాఖ్యలపై తాను స్పందించనని తెలిపారు. పార్టీలు మారిన వాళ్లు, బిఆర్ఎస్‌ను వీడిన వాళ్లు ఎలా ఉన్నారో ప్రజలు చూస్తున్నారన్నారు. నోరుంది కదా? అని తాడు బొంగురం లేకుండా కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 20ఏళ్ళుగా ఎమ్మెల్యేగా అంబర్‌పేటకుకిషన్‌రెడ్డి ఉన్నారని, అభివృద్ధిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే చర్చకు సిద్ధమని,కిషన్‌రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్‌లోకి వస్తారా? లేదా? అనేది ఆయనకే తెలియాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎవరిపై ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేయదని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే సత్తా ఉందన్నారు. ఏపీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలపై వాళ్ల పార్టీ నేతలు ఏం అంటున్నారో ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్‌లో ఎంపీగా ఉండి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిజెపికి ఓట్లు వేయమన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ డివిజన్లవారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలు,అన్ని వర్గాలు,దేవాలయాలు,చర్చ్‌లు,మసీద్‌లలో ప్రత్యేకంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. పెద్దమ్మ దేవాలయంలో మేయర్, సికింద్రాబాద్ గణేశ్ దేవాలయంలో డిప్యూటీ మేయర్ ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. చండీయాగం,ఆయుష్ హోమం, బల్కంపేట ఆలయంలో రాజశ్యామల యాగం, హైదరాబాద్ నెక్లెస్ రోడ్ థ్రిల్ సిటీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

## బిబిసి ఆఫీసులపై ఆగని ఐటి దాడులు

≫ నిర్వహించాలనిసూచించింది. ఉద్యోగులు వారి వ్యక్తిగత ఆదాయ వనరులను ప్రశ్నిస్తే చెప్పాల్సిన అవసరం లేదని వెల్లడించింది. వేతనాలు కాకుండా ఇతర అంశాలపై అడిగితేనే జవాబు చెప్పమని సూచించింది. పన్నులశాఖ అధికారులకు సహకరించాలని, సమగ్రంగా సమాధానాలు వివరణలివ్వాలనిసూచించింది. బిబిసి సీనియర్ అధికారులు, సిబ్బందికంప్యూటర్లను తనిఖీలుచేసింది. వారిచ్చిన కీవర్డ్స్ సాయంతో టాక్స్ బిల్లులు, నల్లధనం వనరులు వంటివాటిపై సోదాలుచేసింది. కొందరు సీనియర్ అధికారుల మొబైల్‌ఫోన్లను కూడా క్లోనింగ్‌చేసిందని బిబిసి వర్గాలు తెలిపాయి. అక్రమ పన్నులబ్ధి, పన్నుల ఎగవేత, చెప్పుకోదగిన మొత్తంలో లాభాలను బదలాయింపు, బిబిసి భారత నిబంధనలు చట్టాలను పాటించకపోవడం వంటివాటిపైనే వారు సోదాలునిర్వహిస్తున్నారు. గతంలోకూడా బిబిసికి పన్నుల చెల్లింపులపై నోటీసులు జారీచేసింది. కేంద్ర సమాచారశాఖ ఈసందర్భంగా ఒక ప్రకటన చేస్తూ ఇదేమీ హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, పన్ను అధికారులు ఇచ్చిన నోటీసులకు స్పందించకపోవడంతోనే ఐటిశాఖ అధికారులు సోదాలునిర్వహించారన్నారు. న్యూస్‌బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్ ఈ దాడులను తీవ్రంగా ఖండించింది. ఇలాంటిపన్నుల వేధింపులు మీడియాపై చేయడం అంటే పత్రికాస్వేచ్ఛను అణగదొక్కడమేనని పేర్కొంది. ఇలాంటిచర్యలు ప్రపంచంలోభారత్‌కు ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్టను దిగజారుస్తాయని వెల్లడించింది. అమెరికాసైతం ఈ ఐటి సోదాలపై స్పందించింది. అయితే తామేమీ ఈపరిస్థితిలో వ్యాఖ్యలు చేయబోమని వెల్లడించింది. అమెరికా విదేశాంగ ప్రతినిధి నెడ్‌ప్రైస్‌మాట్లాడుతూ పత్రికాస్వేచ్ఛకు తాము ప్రాధాన్యతనిస్తామని వెల్లడించారు. అలాగే బిజెపి కూడా బిబిసిపై ధ్వజమెత్తింది. భారత్‌పై బిబిసి విషప్రచారానికి పూనుకుంటున్నదని, భారత ఐటి చట్టాలను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. అంతేకాకుండా సుప్రీంకోర్టులో బిబిసిని భారత్‌లోనిషేధించాలన్న పిటిషన్ విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం నిషేధాన్ని తిరస్కరించింది.

## పట్టాలు తప్పిన 'గోదావరి'

≫ బయటకు వచ్చి ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే అధికారులు, సిబ్బంది హుటాహుటిన ప్రత్యేక రైలులో ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అర్జున్‌కుమార్‌జైన్‌తో పాటు అధికారులు, జీఆర్‌పీ పోలీసులు ఘటన వివరాలు తెలుసుకొని ప్రయాణికులను సికి ంద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు తరలించారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన 6 బోగీలను వదిలిపెట్టి మిగతా బోగీలలో ప్రయాణికులను సురక్షితంగా సికింద్రాబాద్‌కు చేరవేశారు. అధికారులు ఆధునాతన లిఫ్ట్ యంత్రాలతో పట్టాలు తప్పిన బోగీలను ట్రాక్‌పై చేర్చి దెబ్బతిన్న పట్టాలకు యుద్ధప్రాతిపదకన మరమ్మత్తులు పూర్తి చేసి మధ్యాహ్నం తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. రైల్వే ఇంజనీరింగ్, టెక్నికల్ విభాగాల అధికారులు 300 మంది కార్మికులతో ట్రాక్‌కు మరమ్మత్తులు చేపట్టారు. మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డి, కీసర ఆర్‌డిఓ రవి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, తహశీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, సిబ్బందితో చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రైలు దిగి అండర్‌పాస్ వద్ద ప్రయాణికులు వేచి ఉండగా ప్రైవేటు వాహనాల్లో ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ వరకు చేరవేశారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ ప్రమాదంతో అధికారులు ఎక్కడా ఏలాంటి ప్రమాదం జరుగకుండా సికింద్రాబాద్-ఖాజీపేట్ మార్గంలో అనేక రైళ్లను దారి మళ్లించారు. ఘట్‌కేసర్, బీబీ నగర్, చర్లపల్లి, భువనగిరి రైల్వేస్టేషన్లలో పలు రైళ్లను నిలిపివేయగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా గోదావరి ఎక్స్‌ప్రెస్ బోగీలు జర్మనీకి చెందిన లింకే-హాఫ్ మన్-బుష్ (ఎల్‌హెచ్‌బి) సాంకేతికతో తయారు చేయడంతో 100 కిలోమీటర్ల వేగంతో వెళ్తూ పట్టాలు తప్పనప్పటికి రైలు పక్కకు ఒరిగి పోలేదని రైల్వే అధికారులు పేర్కొన్నారు. రైలు ప్రమాదంలో ఏలాంటి ప్రాణనష్టం గాని ప్రయాణికులకు గాయాలు కాకపోవడంతో అధికారులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.



గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో బుధవారం ఉదయం ఘట్‌కేసర్ వద్ద రోడ్డుపైకి వచ్చిన ప్రయాణికులు

### వారం - వర్జ్యం

**16-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
ఏకాదశి రా.10-47; మూల రా.07-12
వర్జ్యం సా.05-41 ల 07-12
తిరిగి వర్జ్యం తె.04-11 ల 05-40
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** నూతన పెట్టుబడులు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వాహన యోగం.

**మిథునం:** శత్రువులు మిత్రులవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ యోగం.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**తుల:** ఎదురు చూడని వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 2 వారాల రిమాండు

≫ తెలిపారు మద్యం తయారీ వ్యవహారాల్లో ముఖ్యపాత్ర వహించిన ఒయాసిస్ గ్రూప్ వ్యవహారాలను మల్హోత్రా అన్నీతానై చూసుకుంటున్నాడని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. గౌతం వైన్స్ పేరుతోనే ఒయాయిస్ గ్రూప్ మార్కెట్‌లోకి మద్యం తీసుకు వచ్చిందని, ఇదే సమయంలో మల్హోత్రా అక్రమ నగదు తరలింపులో కీలకంగా వున్నాడని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. కాగా మల్హోత్రా తండ్రి దీపక్ మల్హోత్రా పంజాబ్‌లో శిరోమణి అకాలిదల్‌కు పార్టీకి చెందిన ఎంఎల్ఎ కావడం గమనార్హం.

## ఎన్ఐఎ సోదాలు

≫ సాహిత్యంతో పాటు ఇతర కీలక పత్రాలను జప్తు చేశారు. ఇదే సమయంలో పలువురు అనుమానితులను ఎన్ఐఎ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు, ఇటీవల కర్నాటకలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ఉగ్రవాద కార్యకలా పాలకు పాల్పడిన విషయాన్ని ఎన్ఐఎ అధికారులు రట్టు చేయడం విదితమే. కర్నాటకతో పాటు కేరళ, తెలంగాణ, ఎపి రాష్ట్రాలలో ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించి వంద మంది వరకు పిఎఫ్ఐ ఉగ్రవాదులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పిఎఫ్ఐపై దాడుల తరువాత కర్నాటకలో ఎన్ఐఎ మరోసారి దాడులు నిర్వహించి ఈసారి ఐసిఎస్ ఉగ్రవాదుల కోసం వేట సాగించింది.

## మావోయిస్టుల లొంగుబాటు

≫ భద్రాద్రికొత్తగూడెం జిల్లా - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. పార్టీ పనిమీద వెళ్లిన శబరి దళ కమాండర్ కామ్రేడ్ సందీప్‌ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు కామ్రేడ్ సందీప్ అరెస్టుపై పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఉద్యమ ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, సందీప్‌కు ఎటువంటి హాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలన్నారు. లేదంటే బిఆర్ఎస్, వైఎస్సార్ పార్టీల నేతలకు తగిన మూల్యం తప్పదన్నారు. ఈ మేరకు ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 148526
2nd Prize Rs.7000/- 48544
3rd Prize Rs.3500/-
05433 08479 09530 10967 39524
56589 57024 71172 78381 83515
4th Prize Rs.200/-
0189 1408 2613 3507 4110 4225 5468
5607 6431 8015
5th Prize Rs.100/-
1572 1837 2336 3071 5372 5663 6172
6556 7704 9908
6th Prize Rs.50/-
0249 1612 3221 4039 5490 7619 8990
0255 1706 3237 4069 5613 7630 9294
0293 1860 3432 4119 5633 7681 9366
0315 1991 3514 4147 5765 7726 9379
0666 2228 3537 4304 6376 7744 9541
0714 2253 3699 4456 6404 7807 9611
0850 2354 3767 4549 6487 8223 9697
0914 2459 3774 4697 6554 8274 9782
0989 2472 3783 4764 7029 8287 9828
1107 2560 3797 4788 7116 8541 9829
1266 2570 3940 4823 7120 8673
1285 2710 3952 5068 7203 8679
1302 2853 3994 5097 7457 8773
1445 2940 4007 5102 7532 8800
1470 3045 4010 5125 7607 8842

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 827742
2nd Prize Rs.7000/- 94126
3rd Prize Rs.3500/-
04109 11965 13933 14449 29788
35427 41423 44432 65140 81146
4th Prize Rs.200/-
2068 2094 2104 3559 4110 4307 6078
8388 9082 9209
5th Prize Rs.100/-
0330 0558 0594 1673 5236 5269 6299
6794 7255 8148
6th Prize Rs.50/-
0025 2050 3939 5111 6248 7933 9086
0070 2223 4288 5143 6369 7937 9159
0725 2388 4318 5162 6537 7968 9233
0797 2420 4447 5193 6553 8030 9423
1017 2529 4448 5194 6775 8376 9601
1101 2551 4519 5240 7023 8502 9770
1154 2569 4542 5442 7060 8540 9783
1176 2599 4550 5465 7132 8586 9812
1321 2639 4630 5695 7144 8604 9882
1373 2659 4662 5768 7171 8673 9977
1489 2748 4665 5897 7213 8698
1656 2925 4721 5900 7356 8727
1687 2954 4750 5962 7595 8800
1927 3167 4872 6163 7711 8864
1982 3529 4955 6211 7747 8980

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 749861
2nd Prize Rs.7000/- 42282
3rd Prize Rs.3500/-
23660 31424 35064 38058 41351
41430 43212 75959 87447 89386
4th Prize Rs.200/-
0373 1271 3205 4380 7390 7778 7908
8057 8196 8531
5th Prize Rs.100/-
0295 0981 4338 5234 6198 6514 7317
7720 8405 9006
6th Prize Rs.50/-
0019 2013 2977 5011 7519 8267 8932
0110 2056 3134 5056 7606 8287 8955
0161 2084 3252 5057 7656 8296 8978
0226 2090 3337 5237 7727 8325 9032
0340 2109 3371 5522 7743 8345 9115
0388 2268 3431 5732 7849 8351 9621
0513 2309 3440 6112 7885 8366 9682
0721 2347 3795 6145 7928 8588 9712
0728 2357 4041 6470 7973 8596 9744
0901 2483 4099 6559 8075 8643 9802
1067 2606 4153 6680 8084 8647
1348 2614 4160 6825 8088 8731
1864 2648 4255 6889 8132 8818
1976 2718 4385 6990 8234 8881
1998 2835 4529 7152 8260 8924

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 937137
2nd Prize Rs.7000/- 48848
3rd Prize Rs.3500/-
08427 15783 38359 54259 63098
69369 80887 83071 86233 91065
4th Prize Rs.200/-
1062 1522 2930 3107 3688 4573 5525
7270 8708 9816
5th Prize Rs.100/-
1483 1923 1925 2220 3256 3618 5173
8166 8423 9551
6th Prize Rs.50/-
0162 1808 3428 5390 6766 8055 9558
0166 1890 3668 5569 6818 8089 9582
0193 1976 3824 5572 6850 8187 9595
0204 2234 3855 5718 7087 8382 9622
0521 2422 3948 5883 7121 8408 9710
0616 2461 3958 5884 7126 8450 9840
0805 2539 4073 5938 7208 8465 9862
0807 2558 4318 6102 7216 8570 9897
0990 2623 4866 6281 7346 8639 9906
1055 2647 4869 6293 7531 8866 9931
1074 2893 4938 6364 7535 8886
1186 2975 5093 6414 7596 8977
1282 3270 5199 6610 7614 9181
1408 3302 5214 6628 7682 9231
1601 3401 5259 6672 7839 9250

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 413465
2nd Prize Rs.7000/- 15950
3rd Prize Rs.3500/-
07667 07686 08296 35176 51199
53262 58057 69190 70560 77672
4th Prize Rs.200/-
1073 2176 3569 4731 4995 7307 7491
7746 8404 8860
5th Prize Rs.100/-
1442 1678 2494 3522 5440 5982 6935
8332 9247 9676
6th Prize Rs.50/-
0188 1688 2968 4275 5727 7639 8972
0251 1747 3147 4381 6153 7772 9088
0282 1850 3171 4556 6348 7789 9223
0406 1944 3197 4557 6563 7885 9231
0492 1954 3387 4573 6652 8017 9525
0728 2188 3466 4786 6685 8068 9532
1018 2255 3495 4883 6978 8156 9540
1187 2452 3605 4915 7052 8254 9815
1198 2526 3610 4921 7124 8260 9872
1224 2861 3632 4922 7139 8380 9899
1232 2895 3660 5065 7310 8484
1370 2910 3930 5354 7335 8690
1405 2924 4006 5369 7384 8868
1563 2949 4019 5379 7564 8914
1606 2957 4270 5580 7596 8949

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 624259
2nd Prize Rs.7000/- 07253
3rd Prize Rs.3500/-
03887 36044 44185 48088 51212
65205 80213 90163 91454 98711
4th Prize Rs.200/-
0894 0978 1276 2138 3268 3554 4971
7369 7383 9717
5th Prize Rs.100/-
0018 0076 0258 1408 1409 3981 6951
8923 9114 9960
6th Prize Rs.50/-
0228 2258 3839 5051 5745 7016 8728
0333 2506 3893 5057 5774 7040 8995
0436 2518 3940 5262 5818 7104 9224
0442 2609 3982 5292 5923 7151 9428
0467 2646 4169 5316 5947 7152 9506
0612 2863 4203 5355 6050 7275 9633
0865 2866 4212 5365 6114 7547 9670
1001 2986 4330 5386 6148 7784 9776
1162 3071 4415 5388 6448 8039 9791
1491 3147 4479 5400 6494 8237 9986
1528 3231 4618 5475 6550 8238
1862 3462 4781 5497 6588 8315
1979 3482 4835 5592 6655 8332
2052 3671 4913 5596 6898 8412
2142 3754 5003 5670 6933 8600

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 118127
2nd Prize Rs.7000/- 01710
3rd Prize Rs.3500/-
12947 17106 20449 48939 58952
71219 73130 79407 83272 97111
4th Prize Rs.200/-
0929 2910 4949 5138 5613 5890 6193
6830 7499 8924
5th Prize Rs.100/-
0301 1425 1643 5031 6051 6080 6364
7355 8026 8957
6th Prize Rs.50/-
0096 2313 3339 4665 6104 7283 9045
0120 2340 3365 4777 6226 7293 9075
0132 2439 3507 4808 6231 7460 9262
0298 2533 3593 4899 6265 7490 9285
0321 2536 4015 5089 6343 7523 9311
0408 2576 4138 5179 6418 7557 9494
0491 2581 4139 5194 6480 7597 9578
0663 2596 4146 5306 6490 8123 9707
0773 2723 4152 5422 6558 8154 9865
0859 2856 4159 5594 6594 8228 9986
0979 2953 4211 5656 6599 8278
1229 3023 4255 5690 6618 8411
1286 3042 4322 5712 6652 8852
1291 3058 4541 5767 6903 8971
1811 3206 4593 5812 7029 8980

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 849690
2nd Prize Rs.7000/- 38702
3rd Prize Rs.3500/-
00722 31217 53616 54261 84904
88424 89662 90243 90429 93985
4th Prize Rs.200/-
2283 2711 2751 3624 3781 4707 5492
5806 7616 7906
5th Prize Rs.100/-
0053 0566 0748 0951 2155 2969 4969
6195 7513 8083
6th Prize Rs.50/-
0180 2108 3936 5450 6688 8162 9445
0216 2268 4239 5504 6773 8395 9455
0284 2499 4398 5527 6785 8613 9542
0431 2554 4746 5535 6843 8657 9556
0484 2834 4797 5601 6867 8791 9664
0759 2845 4851 5632 7001 8810 9784
0773 2879 4869 5778 7009 8821 9891
0870 2948 4911 5831 7013 8835 9910
0889 3041 4914 6060 7048 8858 9929
0986 3064 5143 6129 7083 9055 9988
1163 3083 5165 6145 7264 9207
1250 3150 5191 6222 7327 9219
1344 3465 5215 6248 7708 9364
1355 3544 5284 6336 8036 9410
1559 3762 5415 6686 8159 9429

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 427538
2nd Prize Rs.7000/- 52284
3rd Prize Rs.3500/-
10343 27607 28422 33274 56043
57985 59962 71817 92673 98817
4th Prize Rs.200/-
0317 2561 2845 3528 4067 4098 5308
5579 5675 8374
5th Prize Rs.100/-
0944 4624 5093 6843 6896 7974 9022
9102 9372 9735
6th Prize Rs.50/-
0034 1714 2829 4763 5621 7110 8756
0116 1734 3075 4822 5710 7567 8806
0122 1894 3101 5177 5809 7651 8921
0130 1956 3213 5191 5874 7657 9155
0280 2006 3348 5215 5945 7743 9186
0394 2018 3355 5285 6018 7795 9411
0415 2048 3395 5334 6289 7810 9571
0461 2050 3627 5389 6344 7825 9643
0480 2301 3887 5457 6380 7882 9686
0928 2359 4195 5511 6674 7946 9753
0935 2414 4198 5549 6689 8302
1242 2576 4294 5578 6719 8405
1305 2718 4304 5581 6760 8418
1443 2779 4313 5585 6847 8709
1707 2824 4701 5618 6907 8735

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 637611
2nd Prize Rs.7000/- 48158
3rd Prize Rs.3500/-
21155 21188 43992 51349 55233
58245 74636 83904 87822 89953
4th Prize Rs.200/-
1214 4134 4705 5865 7386 7671 8427
9011 9802 9955
5th Prize Rs.100/-
0774 0979 1074 4428 5620 5717 6205
8514 8892 9614
6th Prize Rs.50/-
0011 1285 2889 4080 5457 7113 8777
0082 1594 2974 4106 5666 7167 8829
0086 1753 3002 4118 5675 7479 9091
0141 1862 3048 4507 6076 7523 9124
0284 1972 3057 4695 6089 7612 9334
0371 1988 3072 4715 6148 7683 9344
0559 2094 3149 4759 6240 8094 9419
0695 2101 3175 4816 6474 8278 9521
0893 2407 3182 4910 6482 8424 9616
0927 2418 3272 4931 6510 8527 9683
0950 2536 3540 5049 6512 8662
0992 2613 3615 5130 6608 8668
1004 2634 3736 5368 6622 8696
1072 2790 3889 5396 6936 8716
1185 2838 3974 5400 7036 8753

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 153413
2nd Prize Rs.7000/- 64739
3rd Prize Rs.3500/-
18660 29218 31543 42340 42627
53501 64926 75648 86542 97424
4th Prize Rs.200/-
0606 0741 2908 4797 5493 6262 7501
9423 9802 9954
5th Prize Rs.100/-
1144 1240 1248 2172 3435 3726 5443
5645 6466 7410
6th Prize Rs.50/-
0149 2053 3344 4557 5718 8037 9163
0259 2176 3365 4721 5762 8291 9176
0513 2202 3478 4737 6197 8297 9493
0526 2238 3744 4738 6284 8318 9637
0713 2348 3753 4784 6441 8409 9674
0750 2414 3758 4864 6572 8436 9741
0786 2415 3823 4981 6893 8712 9799
0965 2615 4021 5011 6922 8716 9806
1284 2696 4225 5088 7246 8764 9872
1549 2878 4270 5239 7302 8949 9897
1561 2895 4300 5273 7323 8960
1612 3019 4314 5418 7387 9004
1840 3047 4339 5481 7413 9030
1925 3082 4459 5495 7583 9091
2032 3189 4463 5707 7923 9125

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 139419
2nd Prize Rs.7000/- 41726
3rd Prize Rs.3500/-
17569 28605 39207 39860 41449
52821 63616 74539 85619 96382
4th Prize Rs.200/-
1538 4581 5008 5293 5333 5569 6779
7964 8449 8585
5th Prize Rs.100/-
0723 1127 2364 2410 4025 5937 7233
7528 7882 7904
6th Prize Rs.50/-
0023 1707 3733 4702 6411 7828 9376
0193 1732 3919 4783 6553 7878 9515
0240 2007 3926 4833 6578 8004 9518
0259 2084 3993 4988 6584 8226 9576
0328 2192 4030 5019 6591 8297 9579
0342 2254 4085 5176 6894 8313 9728
0471 2377 4130 5459 6925 8445 9827
0535 2498 4190 5477 7053 8562 9909
0952 2612 4330 5599 7075 8580 9930
1019 2704 4367 5649 7114 8892 9991
1025 2893 4401 5716 7127 9065
1055 3239 4405 6235 7160 9128
1079 3270 4412 6250 7263 9153
1082 3364 4444 6316 7397 9245
1563 3480 4628 6396 7659 9284

